# బంగారుపాళ్యం, అరగొండ దారిలో పొంచి ఉన్న ప్రమాదం.

**బంగారుపాళ్యం, జూలై 05. పెన్ పవర్ న్యూస్ :**చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండల పరిధిలోని అరగొండ, బంగారుపాళ్యం రహదారిలో కరిడివారిపల్లి వద్ద దారి మధ్య భాగంలో పెద్దగొయ్యి ఏర్పడింది. రహదారిపై నిర్మించిన కల్వర్టు మౌల్డింగ్ దెబ్బతిని పెద్ద గొయ్యి ఏర్పడింది. ఈగుంత వద్ద ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వలన వాహనదారులకు పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉన్న దారి మధ్యలో గొయ్యి ఏర్పడి నెలలు గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వాహన చోధకులు కోరుతున్నారు.


రహదారి మధ్యలో ప్రమాదకరమైన పెద్ద గుంత.

# పెన్ పవర్ రాయలసీమ

తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

## శ్రీవాణి,పద్మావతి కళాశాలలో గణిత ప్రజ్ఞాదారణపై సదస్సు

**పలమనేరు జూలై 06,(పెన్ పవర్):**నియోజకవర్గ పరిధి నందు గంగవరం మండలంలోని శ్రీవాణి కళాశాలలో విద్యార్థులకు గణిత ప్రజ్ఞాదారణ అను అవధాన ప్రక్రియను అనుసరించి తమ జ్ఞాపక శక్తితో బాటు మేధా సంపత్తిని పెంపొందించదానికి ప్రముఖ గణితావధాని అరుణ శివప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సదస్సులో ఆయనచే శిక్షణ పొందిన హేమ,రేవతి,లహరి,పునీత్ అను నలుగురుచే అవధానం నిర్వహించారు.

ఈసందర్భంగా పలురకాలుగా గణితంపై ప్రయోగాలతో సరికొత్త కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి రెడ్డి మాట్లాడుతూ.. విద్యాబ్యాసంలో విద్యార్థుల ధారణశక్తిని ఉపయోగించి పలు విజయాలు పొందవచ్చు నన్నారు.అనంతరం అవధాన కర్తను సన్మానించారు.ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.ఇందులో కళాశాల అధ్యాపకులతో బాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## వినాయకపురంలో నీటి సమస్య పరిష్కారం..



**చిత్తూరు, జూలై 05 పెన్ పవర్ న్యూస్ :** నగరంలోని వినాయకపురంలో నీటి సమస్య పరిష్కారానికి నగర పాలక అధికారులు చర్యలు తీసుకున్నారు. వినాయకపురంలోని బోరులో నీరు అడుగంటడంతో నీటి ఎద్దడి కారణంగా ప్రజల ఇబ్బందులు పడుతున్నట్లు అందిన ఫిర్యాదుపై నగర కమిషనర్ డా. జె అరుణ సత్వరం స్పందించి చర్యలకు ఆదేశించారు. నగరపాలక ఇంజనీరింగ్ అధికారులు ఏఆర్ టాప్ లైన్ సంపు నుండి నూతనంగా పైప్ లైన్ నిర్మించి వినాయకపురంలోని పైప్ లైన్లలకు అనుసంధానం చేశారు. తద్వారా వినాయకపురంకు నీటి సరఫరా పునరుద్ధరించి సమస్యను పరిష్కరించారు.



## అదిములం గారూ వాస్తవాలు వక్రీకరించకండి.

### తిరుపతి ఎంపీ గురుమూర్తి

**పెన్ పవర్ - తిరుపతి, జూలై 06.**సత్యవేడు నియోజకవర్గానికి ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదు అని ఆరోపించడం సత్యదూరం అని ఎంపీ గురుమూర్తి అన్నారు. గ్రామీణ నియోజకవర్గం అయిన సత్యవేడు నియోజకవర్గానికి ఎంపీ నిధుల మంజూరులో అధిక ప్రాధాన్యత ఇచ్చామని అడిగిన ప్రతి పనికి నిధులు మంజూరు చేశామని చాలా వరకు నిధులు ఆయన సిపారసు మేరకే మంజూరు చేశామని కానీ పనులు పూర్తి చేయడంలో ఆయన నిర్లక్ష్యం వహించి విఫలమయ్యారని తదుపరి పనులు మంజూరు చేసిన వారితో సమన్వయము చేసి చాలా వరకు పనులు పూర్తి చేశామని తెలియజేశారు.

ఆలా పూర్తయిన పనుల్లో సీసీ రోడ్లు, బస్సు షెల్టర్లు తోపాటుగా రూ.2 కోట్ల 8లక్షల 60 వేల రూపాయల నిధులతో 33 పనులు పూర్తయ్యాయని దాని తోపాటుగా రూ.38 లక్షల నిధులతో 3 పనులు పురోగతిలో ఉన్నాయని రూ.80 లక్షల 70 వేల రూపాయలతో 17 పనులు అనుమతుల కోసం వేచి ఉన్నాయని నాగలాపురం నుంచి చినపాండూరు రోడ్డు నిర్మాణం కొరకు రూ 1 కోటి 20 లక్షలతో పనులు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. ఉప ఎన్నికలో కానీ ఇప్పుడు జరిగిన సార్వత్రిక ఎన్నికలో కానీ సత్యవేడు నియోజకవర్గం ప్రజలు నన్ను అక్కున చేర్చుకొని మంచి మెజారిటీ అందించారని ఇక మీదట కూడా సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని ఎల్లవేళల అందరికి అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.

# కమిటీ హాల్ స్థలాన్ని కబ్జా చేసిన వైసిపి నాయకులు

### ఈ స్థలంపై ఆర్డిఓ కు తాసిల్దార్ కు సీఐ కి వినతి పత్రం టిడిపి నాయకులు





**బంగారుపాళ్యం, జూలై 05 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండల పరిధిలోని కాటప్పగారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 2017 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ హరి,దేవయాని ల అభ్యర్థనతో టిడిపి ప్రభుత్వ కాలంలో కమిటీ హాల్ కోసం రెవెన్యూ అధికారులు స్థలము కేటాయించారు.అప్పటి ప్రభుత్వం నిధులు కూడా ప్రజల చేసింది. ఆ తరువాత ప్రభుత్వం మారడంతో కమిటీ హాలు కట్టాల్సిన స్థలాన్ని వైసీపీ నాయకులు కొంతమంది తప్పుడు పట్టాలను సృష్టించి ఆక్రమించేశారు. వైయస్సార్ పార్టీ నాయకులు గ్రామ కంఠం భూమిలో ఇల్లు కట్టడానికి దొంగ పట్టా సృష్టించి గ్రామస్తులపై దౌర్జన్యం చేస్తున్నారు.ఇందులో వైయస్సార్ పార్టీకి చెందిన నాయకులు ఆర్.కాంతమ్మ, శ్రీనివాసులు అనువారు మాకు పట్టా ఇచ్చారు అని దౌర్జన్యంగా అక్రమ నిర్మాణాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. సర్వే నెంబరు92/7లో 7సెంట్లు భూమి గ్రామ కంఠంగా ఉన్నది. రెవెన్యూ సిబ్బంది గ్రామంలో విచారించి న్యాయం చేసే విధంగా చూడాలని గ్రామస్తులు కోరుచున్నారు.ఈ విషయమై గ్రామస్తులు ఆర్డీవోకు, సిఐ కు వినతి పత్రం అందించారు. సదరు భూమిలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న ఉషారాణికి, దేవరాజులకు ప్రభుత్వం తరఫున పక్కా గృహాలు కూడా ఉన్నవి. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ హరి, దేవాని, నాగమ్మ, శ్రీనివాసులు, చిట్టిబాబు,చెంగల్ రాయలు, జ్యోతి, భవాని, వెన్నెల, నరేష్, లలిత, కృష్ణ, బి.దేవరాజులు, జీ. నాగరాజా, దుర్గా ప్రసాద్, భారతి తదితరులు తాసిల్దార్. సీఐకి, ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు.

ఫోటో3.వైసిపి నాయకుల ఆక్రమణలోని గ్రామ కంఠం భూమి.

# పూతలపట్టు నియోజకవర్గంలో చురుగ్గా పర్యటిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

ప్రజల సమస్యలు వింటూ ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఐరాల మండలం ఐ.కె.రెడ్డిపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

హంద్రీ-నీవా కాలువ పనులు పరిశీలన

అసంపూర్తిగా ఉన్న శివాలయంను పరిశీలించిన ఎమ్మెల్యే

డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు వేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేసిన ఐ.కె.రెడ్డి పల్లి గ్రామస్తులు



**ఐరాల, జూలై 05 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ తన సొంత నియోజకవర్గంలో చురుగ్గా పర్యటిస్తున్నారు. రోజుకొక గ్రామంలో పర్యటిస్తూ అక్కడి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే ప్రయత్నం ఎమ్మెల్యే చేస్తున్నారు. గ్రామాల పర్యటనలో భాగంగా శనివారం ఐరాల మండలం, ఐ.కె.రెడ్డిపల్లిలో ఎమ్మెల్యే మురళిమోహన్ పర్యటించారు. ఐ.కె.రెడ్డిపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. గ్రామం ముఖద్వారం నుంచి సుమారు రెండు కిలోమీటర్ల పాటు స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. పసుపు జెండాలు చేత పట్టుకుని జై తెలుగుదేశం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

-5లో



## కాణిపాకం శ్రీ స్వామి సేవలో మాజీ టీటీడీ ఈవో పి.కృష్ణయ్య

**కాణిపాకం, జూలై 05 పెన్ పవర్ న్యూస్ :** స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారిని దర్శించుకున్న విశ్రాంతి ఐ.ఏ.ఎస్ అధికారి మరియు మాజీ టీటీడీ ఈవో పి.కృష్ణయ్య స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈ.వో శ్వేంకటేశు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపర్డెంట్ కోదండపాణి తదితరులు పాల్గొన్నారు,

## శ్రీ కాళహస్తీశ్వర ఆలయ పరిపాలనను గాడిన పెడుతున్న దేవదాయ శాఖ తిరుపతి ఆర్ జె సి మూర్తి.



**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.జూలై 06:**ఎక్కడైనా ...ఏ శాఖలోనైనా అధికారి కొత్తగా వస్తే కొంతమేరకైనా మార్పు కనిపించాలి. అప్పుడే ఆ అధికారికి గౌరవం.. మర్యాద.. మన్నన ఉంటుంది. అయితే మొన్నటి వరకు శ్రీకాళహస్తి దేవస్థానం ఇవోలుగా చెలామణి అయిన అధికారులు ఏమాత్రం చలనం లేకుండా... కేవలం కార్యాలయానికి... సంతకాలకు.. ఇతర కార్యక్రమాలకు పరిమితమై ఆలయానికి అప్రతిష్ట తీసుకు వచ్చారు. ఈనెల 1వ తేదీన ఈవోగా అదనపు బాధ్యతలు చేపట్టిన దేవదాయ శాఖ తిరుపతి ఆర్ జె సి మూర్తి రావడంతోనే ఆలయంలో మార్పులు ఒక్కొక్కటిగా జరుగుతున్నాయి. ప్రధానంగా 4 నంబరు గేటు నుంచి ఈవో కార్యాలయం వద్దకు వచ్చే వాహనాల సంఖ్యను భారీగా తగ్గించారు. ద్విచక్ర వాహనాలు రానివ్వకుండా కట్టడి చేశారు. అదేకాకుండా కార్లు కూడా పరిమిత సంఖ్యలో వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారు. కొందరు అధికారులు గేటు వద్ద విధులు నిర్వహించే సిబ్బందిపై వాహనాలు పంపాలని ఒత్తిడి తెస్తున్నారు. అతిథుల వాహనాలను కూడా జ్ఞాన ప్రసూనాంబ అతిథి గృహం వద్దకు వచ్చి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటే మరీ మంచిది. అంతర్గత బదిలీలు చేయాలని స్థానిక ఎమ్మెల్యే చెప్పినా ఈవో నాగేశ్వరరావుకు 25 రోజులు పాటు తీరికలేకుండా సంతకాలతో గడిపేసి ఉద్యోగ విరమణ చేసి వెళ్ళిపోయారు. బాధ్యతలు తీసుకున్న వెంటనే మూర్తి అంతర్గత బదిలీలపై దృష్టి పెట్టి శనివారం జాబితా విడుదల చేశారు. స్థానికంగా ఉన్నా లేకపోయినా పరిపాలనపై పట్టు సాధిస్తున్నారు. ఆలయంలో ఎక్కడ ఏం జరుగుతున్నదో... ఎవరు ఏ విధంగా వ్యవహరిస్తున్నారనే సమాచారం తెలుసుకొని ఆదేశాలిస్తున్నారు. సెల్ఫోన్ కౌంటర్లో కాంట్రాక్టర్, సిబ్బంది చేస్తున్న దోపిడీని స్వయంగా కనిపెట్టారు. వారి పని పట్టాల్సిన బాధ్యత కూడా ఉంది.

అదనపు బాధ్యతలని ఊరుకోకుండా ఆలయంలో మార్పులు తీసుకొచ్చే విధంగా వ్యవహరిస్తున్న కొత్త ఇఓ ఇదే విధంగా వ్యవహరిస్తారని భక్తులు ఆశిస్తున్నారు... శ్రీ కాళహస్తి పట్టణ ప్రజలు, భక్తులందరూ ఈవో గారు అందుకోండి అభినందనలు అంటున్నారు.

# ఉపాధి హామీ పనులు తనిఖీ.



**పెన్ పవర్ – తొట్టంబేడు,జూలై 06:**తొట్టంబేడు పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను శనివారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు శ్రీనివాస్ ప్రసాద్ తనిఖీ చేశారు, కూలీలకు రోజు వేతనం 300 రూపాయలు వచ్చేలాగా పనిచేయాలని అన్నారు.ఉదయం 7 గంటలకు పని ప్రారంభించి పదిన్నర గంటల వరకు పనిచేయాలని కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ పతక సంచాలకులు ప్రేమ్ కుమార్ మరియు ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ స్వామి వారి దర్శించుకున్న ఎం.మధుస్మిత ఐఆర్ఎస్ ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్



**కాణిపాకం జూలై 05 పెన్ పవర్ న్యూస్ :** స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దర్శించుకున్న ఎం.మధుస్మిత ఐఆర్ఎస్ ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్ ఇన్కమ్ టాక్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మరియు దుర్గేష్, ఐ ఆర్ ఎస్ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ తిరుపతి, చిత్తూరు, వారు స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికిన దేవస్థానం ఈ,వో వెంకటేశు, దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రమేష్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు.



**పెన్ పవర్ – శ్రీకాళహస్తి,జూలై 06:**జనసంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు శ్రీకాళహస్తి పాత బస్టాండ్ వద్ద బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికిపాటి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి అసెంబ్లీ కోకన్వీనర్ మేళాగారం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు, డా. శ్యాం ప్రసాద్ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి సంబరాలు నిర్వహించుకున్నారు, మేళగారం సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ. సమైఖ్య భారత వని కోసం గాను ప్రాణాలర్పించిన త్యాగధనుడు డా.శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు.భారత దేశానికి ఒకే ప్రధాని ఉండాలని కాశ్మీర్ ను అంతర్భాగంగా గుర్తించి 370 ఆర్టికల్ రద్దుకు ముఖర్జీ ప్రయత్నించారని చెప్పారు. మోదీ ప్రభుత్వం వచ్చాక ఆర్టికల్ 370 డి రద్దు చేశారని గుర్తు చేశారు.పార్టీ శ్రేణులందరూ డా.శ్యాం ప్రసాద్ముఖర్జీ ఆశయ సాధన కోసం గాను అంకితభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# వినాయకపురంలో నీటి సమస్య పరిష్కారం..



**చిత్తూరు, జూలై 05 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు నగరంలోని వినాయకపురంలో నీటి సమస్య పరిష్కారానికి నగర పాలక అధికారులు చర్యలు తీసుకున్నారు. వినాయకపురంలోని బోరులో నీరు అడుగంటడంతో నీటి ఎద్దడి కారణంగా ప్రజల ఇబ్బందులు పడుతున్నట్లు అందిన ఫిర్యాదుపై నగర కమిషనర్ డా. జె అరుణ సత్వరం స్పందించి చర్యలకు ఆదేశించారు. నగరపాలక ఇంజనీరింగ్ అధికారులు ఏఆర్ టాప్ లైన్ సంపు నుండి నూతనంగా పైప్ లైన్ నిర్మించి వినాయకపురంలోని పైప్ లైన్లలకు అనుసంధానం చేశారు. తద్వారా వినాయకపురంకు నీటి సరఫరా పునరుద్ధరించి సమస్యను పరిష్కరించారు.

# సంక్రమిత వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి





- **జిల్లాకు 18,500 దోసుల ఏ ఆర్ వి వ్యాక్సిన్ సరఫరా:**
- **జిల్లా కలెక్టర్**
- **సంక్రమిత వ్యాధుల నుండి కాపాడేలా కుక్కలకు వ్యాక్సినేషన్: ఎం ఎల్ ఏ**

**చిత్తూరు, జూలై 6 పెన్ పవర్ న్యూస్:** జంతువుల నుండి మనుషులకు మరియు మనుషుల నుండి జంతువులకు సంక్రమించు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.

శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా స్థానిక పశు సంవర్ధక శాఖ–బహువిధ పశు వైద్యశాల కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, నగర మేయర్ అముద, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచిత యాంటీ ర్యాబిస్ వ్యాధి టీకాలను వేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జంతువులతో మానవుని సహచర్యం ఎంతో ప్రాచీనమైనదని తెలిపారు. మనుషులు, పశువుల సహచర్యంతో జూనోటిక్ వ్యాధులు సంక్రమిస్తాయని జంతువుల నుండి మనుషులకు మరియు మనుషుల నుండి జంతువులకు సంక్రమించు వ్యాధులను 280 వరకు గుర్తించబడ్డాయని తెలిపారు. జంతువుల నుండి మనుషులకు మరియు మనుషుల నుండి జంతువులకు సంక్రమించి వ్యాధులను పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాకు 18,500 దోసుల ఏ ఆర్ వి వ్యాక్సిన్ సరఫరా చేయడం జరిగిందని, ఈ వ్యాక్సిన్ ను జిల్లాలో అన్ని వెటర్నరీ ఆసుపత్రులలో,రైతు సేవా కేంద్రాలలో అందుబాటు లో ఉంటూ ఉచితంగా కుక్కలకు వేయడం జరుగుతుందని తెలిపారు.

ఎం ఎల్ ఏ మాట్లాడుతూ ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా చిత్తూరు పట్టణంలో పెంపుడు కుక్కలు, వీధి కుక్కల ద్వారా ప్రజలకు ఎటువంటి హాని జరగకూడదని ఒక ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి దాదాపు 1500 కుక్కలకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ వ్యాక్సిన్ లు కుక్కలకు ఇవ్వడం ద్వారా అవి మనుషులను కరిచినప్పుడు వాటి వలన వచ్చే సంక్రమిత వ్యాధుల నుండి మనుషులను కాపాడవచ్చునని తెలిపారు.

పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు మాట్లాడుతూ లూయిస్ పాశ్చర్ అను శాస్త్రవేత్త మొదటిసారిగా 1885, జూలై 6 న పిచ్చికుక్క కాటుకు గురైన బాలునికి వ్యాధి రాకుండా వ్యాధి నిరోధక టీకా మందు విజయవంతం గా ఇచ్చినందుకు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతున్నదన్నారు.

జూనోటిక్ వ్యాధులకు సంబంధించి మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ నందు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అతిథుల చేతుల మీదుగా అందజేశారు.




# నాణ్యమైన నీటినే సరఫరా చేయాలి..





- **శుద్ధ నీటి కేంద్రాలను తనిఖీలు చేయండి.**
- **కమిషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు, జూలై 05 పెన్ పవర్ న్యూస్ :** కాలానుగుణమైన వ్యాధుల నియంత్రణ చర్యల్లో భాగంగా నగరంలో నాణ్యమైన నీటి సరఫరా చేయాలని, ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలు పటిష్టంగా తీసుకోవాలని కమిషనర్ డా. జె అరుణ ఇంజనీరింగ్ అధికారులు, అమినిటీ కార్యదర్శులను ఆదేశించారు. నగరంలో నీటి సరఫరా నాణ్యత, లీకేజీల నివారణ, నీటి శుద్ధి ప్లాంట్ల తనిఖీ తదితర అంశాలపై శనివారం సాయంత్రం ఇంజనీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... డయేరియా, ఇతర సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం నీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం సరఫరా చేస్తున్న బోర్ వాటర్, ఎన్టీఆర్ జలాశయం నీటి నాణ్యతను రోజువారీగా మానిటర్ చేయాలన్నారు. ప్రధానంగా పైప్ లైన్ లో మొదట, మధ్య, చివర గృహాల వద్ద నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి నమోదు చేయాలన్నారు. వార్డుల వారీగా లీకేజీల నివారణకు తీసుకున్న చర్యలపై సమీక్షించారు. నగరంలోని అన్ని వార్డుల పరిధిలో శుద్ధ నీటి కేంద్రాలను తనిఖీ చేయాలని, లైసెన్సులు పొందారా, సక్రమంగా రెన్యువల్ చేస్తున్నారా, శుద్ధ నీటిలో కెమికల్ కాంపోనెంట్, ఈ కోలై బ్యాక్టీరియా, పీహెచ్ వంటి పరీక్షలు నిర్వహించాలన్నారు. నీటి సరఫరాపై నిర్దేశించిన రిపోర్టులను రోజువారిగా సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంఈ గోమతి, డీఈలు వెంకట ప్రసాద్, రమణ, ఏఈలు, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని తినిబండారాలు సరఫరా చేస్తున్న బేకరీలపై చర్యలు తీసుకోవాలి.






- **రెగ్యులర్ గా తనిఖీలు నిర్వహించాలి.**
- **సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్**

**చిత్తూరు జూలై 05 పెన్ పవర్ న్యూస్ :** చిత్తూరు నగరం రోజు రోజుకి బేకరీలు సంఖ్య పెరిగిపోతున్నదని అయితే వారు తయారు చేస్తున్న కేకులు స్వీట్స్ ఇతర తినబండారాలు నాణ్యత లేకుండా తయారు చేయడంతో ప్రజల సిబ్బంది పడుతున్నారని నిరంతరం తనిఖీలు చేయకపోవడంతో ఇది జరుగుతున్నదని వీటిపై వెంటనే చర్యలు తీసుకుని తనిఖీలు రెగ్యులర్గా నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డులో నిర్వహిస్తున్న శ్రీ బెంగళూరు బేకరీ అండ్ స్వీట్స్ షాపులో పాచిపోయిన, నాణ్యతలేని తినుబండారాలు,పాచిపోయిన వెజిటబుల్ పఫ్ విక్రయించారని, దాన్ని తిన్న తన కుమారుడు మూడు సార్లు వాంతులు చేసుకున్నారని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ కు రాంనగర్ కాలనీకే చెందిన బాలసుబ్రమణ్యం ఫిర్యాదు ఫిర్యాదు చేసే వరకు ఫుడ్ ఇన్స్పెక్టర్లు కనిపించకపోవడం దారుణం అన్నారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుమల బేకరీ అండ్ స్వీట్స్ దుకాణంలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అయ్యన్ నాగేంద్ర. తనిఖీల్లో తినుబండారాలన్నీ నాసిరకంగా ఉండడం, బేకరీ లోపల భారీ సంఖ్యలో ఈగలు మోత మోయిస్తుండడంతో దుకాణం నిర్వాహకులపై మండిపడ్డ ఫుడ్ ఇన్స్పెక్టర్. దాదాపు మూడు సంవత్సరాలుగా లైసెన్స్ లేకుండా దుకాణం నిర్వహిస్తుండడం, నాణ్యతలేని, పాచిపోయిన తినుబండారాల విక్రయాల విషయంగా నోటీసులు జారీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్. దుకాణం యజమాని నాగభూషణం లేకపోవడంతో నోటీసులను షాపు గోడలకు నోటీసులు అంటించిన అధికారులు. నోటీసులు ఇచ్చి వదలకుండా ఇలాంటి షాపులను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఇలాంటి ఘటనలు ప్రతి బేకరీలోనూ నిరంతరం జరుగుతున్నాయని తనిఖీలు పర్యవేక్షణ లోపం లేకపోవడంతో పిల్లలు ఎక్కువగా తినే బేకరీ తినుబండారాలు వలన అనారోగ్యానికి గురవుతున్నారు నిరంతరం హొటల్స్ తినుబండారాలు తయారు చేసే వారిపై పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేశారు

# డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ 38 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ- దళిత సంఘాల నాయకులు ఘన నివాళి



**చిత్తూరు జూలై 05 పెన్ పవర్ న్యూస్ :** బాబు జగ్జీవన్ రావ్ 38 వ వర్ధంతి సందర్భంగా చిత్తూరు లోని గంగినేని చెరువు కట్టమీద ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు, దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి చంద్ర, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జి. వరదరాజులు, ఏ పీ దళిత వేదిక రాష్ట్ర కన్వీనర్ బండపల్లి కేశవరావు, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి కే రమాదేవి ,ఏఐటియుసి నగరనాయకులు ఏం .విజయ్ కుమార్ , ఏ ఐ డి ఆర్ ఎఫ్ దామోదరం దళిత నాయకులు రేణుష్, లక్ష్మీపతి, చంద్రబాబు, ఏ గుర్రప్ప పాల్గొని పూలమాలవేసి ఘన నివాళులర్పించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ భారత దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా సమ సమాజ స్థాపన కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయడంలో ఆశయాలను సిద్ధాంతాలను బడుగు బలహీన వర్గాల తీసుకెళ్లిన మహా పురుషుడు అని కొనియాడారు . అతని ఆశయాలను కొనసాగిస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా రెడీ కాంక్రీట్ మిక్సర్ ప్లాంట్.

**కాలుష్య నియంత్రణ మండలి కి పిర్యాదు చేసిన జెడ్పీటీసీ డా,,కావేరి తిరుమలయ్య...**

**పెన్ పవర్ - ఏర్పేడు.జూలై 06 :**ఏర్పేడు మండలం వికృతమాల పంచాయతీ పరిధిలో రెడి కాంక్రీట్ మిక్సర్ ప్లాంట్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా గృహ సముదాయాల మధ్యలో కొనసాగడం మూలంగా అక్కడ భారీ వాహనాలు రాకపోకలు వలన ప్రజలుకి ఇబ్బందిగా వుంది. దీనిపై ఏర్పేడు జడ్పిటిసి సభ్యులు డాక్టర్ కావేరి తిరుమలయ్య కాలుష్య నియంత్రణ మండలి అధికారి ఎం అశోక్ కుమార్ కు రాతపూర్వకంగా శుక్రవారం ఫిర్యాదు .ఈ సందర్భంగా డాక్టర్ కావేరి తిరుమలయ్య మాట్లాడుతూ రెడీ కాంక్రీట్ మిక్సర్ ప్లాంటు వలన రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక, కంకర, డస్ట్ ను దించుకోవడంతో దుమ్ము ధూళి రేగి ప్రజలకి అనారోగ్యం కలుగుతుందన్నారు. అయితే ఆ సంస్థ వారు వికృతమాల ప్రాంతంలో ప్రజలకు ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదని, వాపోయారు. కేవలము గ్రీన్ మ్యాట్ తో సేఫ్టి వాల్ కట్టి నడుపుతున్నారనీ చెప్పారు. అంతే కాకుండా ఆర్%ఠ%బి రోడ్ ను ఆక్రమించి చదును చేసి రోడ్ కి ఇరువైపులా భారీ వాహనాలు పార్కింగ్ కు ఉపయోగించడం వల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా దీనిపై పంచాయతీ అధికారులు ఇదివరకే ఇచ్చిన నోటీసులను ఖాతరు చేయకుండా కొనసాగిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఈ ప్లాంట్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ డా,, కావేరి తిరుమలయ్య కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎన్. అశోక్ కుమార్ కి వివరించడం జరిగింది.వారు సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తిరుమలయ్య తెలిపారు.



# దళారుల అవసరం లేకుండా రైతు బజార్ లో అమ్మకాలకు ఏర్పాట్లు





- రైతు బజార్ ను పూర్తి స్థాయి లో ఆధునీకరణ చేస్తాం
- రైతు బజార్ లో అమ్మకాలు చేస్తున్న డ్వాక్రా మహిళల స్టాల్స్ కు తన స్వంత నిధుల నుండి బాడుగ చెల్లిస్తా
- సేంద్రీయ పంట ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు
- మరో 20 రోజుల్లో పూర్తి సదుపాయాలతో రైతు బజార్ పునః ప్రారంభం
- చిత్తూరు ఎం ఎల్ ఏ
- రైతు బజార్ లో రుసుములు లేకుండా అమ్మకాలకు రైతులకు అవకాశం
- విక్రయదారులు సహకరించాలి: జే సి

**చిత్తూరు, జూలై 06 పెన్ పవర్ న్యూస్:** చిత్తూరులో రైతు బజార్ ను పూర్తి స్థాయిలో ఆధునీకరణ చేసి అన్ని మౌలిక వసతులు కల్పించి అవసరమైన పూర్తి ఏర్పాట్లతో మరో 20 రోజుల్లో రైతు బజార్ ను పునః ప్రారంభించడం జరుగుతుందని చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్మోహన్ అన్నారు.

శనివారం స్థానిక రైతు బజార్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుతో కలసి ఎం ఎల్ ఏ పరిశీలించారు.

ఈ సందర్భంగా చిత్తూరు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ.... రైతులు తాము పండించే వ్యవసాయ ఉత్పత్తులను దళారుల మధ్యవర్తిత్వం లేకుండా రైతుబజార్ లో విక్రయించేలా చేయడమే ప్రభుత్వ ఆలోచన అన్నారు. రైతు బజార్ లో అమ్మకాలు చేస్తున్న డ్వాక్రా మహిళల స్టాల్స్ కు తన స్వంత నిధుల నుండి బాడుగ చెల్లిస్తానని హామీ ఇచ్చారు. పట్టణంలో పలు రద్దీ ప్రాంతాలలో రోడ్ల పైన రైతులు తమ పంట ఉత్పత్తులను విక్రయిస్తున్న కారణంగా ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతున్నదని, రైతు బజార్ లో అమ్మకాలు జరపడం ద్వారా దళారులతో ఇబ్బందులు లేకుండా రైతులకు తగు గిట్టుబాటు ధర లభిస్తుందని అన్నారు. రైతు బజార్ లో ఏరోజుకారోజు పండిన తాజా కూరగాయలు అందుబాటులో ఉంటాయని, వీటిని ఆహారంగా తినడం ద్వారా ఆరోగ్యంతో పాటు, రైతులకు ప్రోత్సాహకంగా కూడా ఉంటుందన్నారు. రానున్న 20 రోజుల్లో రైతు బజార్ లో పూర్తి సౌకర్యాలు కల్పించి పునః ప్రారంభానికి ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో విక్రయదారుల కమిటీ సభ్యులు ప్రతిపాదనలతో జిల్లా కలెక్టర్ మరియు జేసి, మునిసిపల్ అధికారులతో సంప్రదించి తగు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. గౌ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో రైతు బజార్ లను ఏర్పాటు చేశారని, రైతు బజార్ లో ఎటువంటి రుసుములు లేకుండా తమ ఉత్పత్తులను విక్రయించుకోవచ్చన్నారు. రైతులు పట్టణంలో పలు చోట్ల రద్దీ కూడళ్ల లో తమ అమ్మకాలు జరపడం ద్వారా వాహనదారులకు ఇబ్బందులు, ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతున్నదన్నారు. దీనితో పాటు గత కొంత కాలంగా రైతు బజార్ లో అమ్మకాలు లేక నష్టపోతున్నారన్నారు. కరోనా సమయంలో పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కాయగూరల విక్రయాలకు ప్రభుత్వం అనుమతించిందని, ప్రస్తుతం రద్దీ కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతున్నదన్నారు. ఈ విక్రయదారులను తిరిగి రైతు బజార్ కు తరలించి రద్దీ క్రమబద్ధీకరించే చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ఇందుకు విక్రయదారులు సహకరించాలని కోరారు. స్థానిక ఎంఎల్ఏ, రైతు బజార్ యాజమాన్యం, నగరపాలక సంస్థ సమన్వయంతో రైతు బజార్ కు కావలసిన మౌలిక సదుపాయాలు మరో 20 రోజుల లోపు ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో పునః ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర ప్రజలకు కావలసిన నిత్యావసర సరుకులు సరసమైన ధరలలో రైతు బజార్ లో అందుబాటులో ఉంటాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా ఎంఎల్ఏ, జేసి లు రైతు బజార్ ను పూర్తిగా పరిశీలించి ఖాళీగా ఉన్న కౌంటర్ లను శుభ్రం చేయాలని నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకు రావాలని, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని రైతు బజార్ లోపల ఖాళీ ఉన్న ప్రదేశంలో మొక్కలను పెంచాలని,రైతు బజార్ పరిశుభ్రంగా ఉండేలా అన్ని చర్యలు చేపట్టాలని మార్కెటింగ్ ఏడి ని ఆదేశించారు. సేంద్రీయ పంట ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనితో పాటు డ్రైనేజి సిస్టమ్ ను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని,వర్షం కారణంగా మురుగు నీరు పైకి రాకుండా పూర్తి స్థాయిలో శుభ్రం చేసేలా మునిసిపల్ అధికారులను ఆదేశించారు.ఈ పనులన్నీ 20 రోజుల లోపు పూర్తి చేసి రైతు బజార్ పునః ప్రారంభానికి సిద్ధం కావాలన్నారు.

ఈ సందర్భంగా రైతు బజార్ లో అమ్మకాలు చేస్తున్న అమ్మకందారులు గతంలో రైతు బజార్ లో అమ్మకాలు బాగా జరిగేదని, ప్రస్తుతం పట్టణంలో ఎక్కడికక్కడ కూరగాయలు అమ్మడం కారణంగా రైతు బజార్ కు వచ్చి కొనుగోలు చేసే వారి సంఖ్య తగ్గిందని ఎం ఎల్ ఏ, జే సి దృష్టికి తీసుకువచ్చారు.

ప్రత్యేక కౌంటర్ ద్వారా కందిపప్పు రూ.165/- లకు పంపిణీ చేసిన ఎం ఎల్ ఏ జే సిలి

జిల్లా యంత్రాంగం, పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖల సమన్వయం తో నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ లో భాగంగా చిత్తూరు పట్టణం లో రైతు బజార్ నందు, చర్చి వీధి వినాయక స్టోర్స్ నందు కందిపప్పు ప్రత్యేక కౌంటర్ ద్వారా రూ.165/- లకు పంపిణీ చేస్తున్నట్లు అధికారులు ఎం ఎల్ ఏ కి వివరించారు. ఈ సందర్భంగా కందిపప్పును పలువురు మహిళలకు ఎం ఎల్ ఏ, జే సి అందజేశారు.

ఈ కార్యక్రమంలో చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్య, ఎడి మార్కెటింగ్ పరమేశ్వరన్, డిటి కిరణ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# పూతలపట్టు నియోజకవర్గంలో చురుగ్గా పర్యటిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్





- 3 పేజి తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ ఐ.కె.రెడ్డిపల్లిలో హంద్రీనీవా ప్రాజెక్టు కాలువ పనులను పరిశీలించారు. గత ప్రభుత్వంలో హంద్రీనీవా పనులు నత్తనడకన సాగాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో వేగవంతంగా తాగు-సాగునీటి ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని, హంద్రీనీవా ప్రాజెక్టును కూడా త్వరలోనే పూర్తి చేసి రాయలసీమ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని ఎమ్మెల్యే ప్రజలకు హామీ ఇచ్చారు. అలాగే ఐ.కే.రెడ్డిపల్లె గ్రామం కొండపై అసంపూర్తిగా ఉన్న శివాలయంను ఎమ్మెల్యే పరిశీలించారు. గ్రామంలోని డ్వాక్రా మహిళలతో మాట్లాడిన ఎమ్మెల్యే గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అయితే తమ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ను, సీసీ రోడ్లను ఏర్పాటు చేయాలంటూ గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. త్వరలోనే గ్రామంలో కనీస సౌకర్యాలను పూర్తి స్థాయిలో గ్రామ ప్రజలకు అందిస్తామని ఎమ్మెల్యే మురళిమోహన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్, నియోజకవర్గ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లిలో ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం




**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జూలై 6:** ఉచిత రాబిస్ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు .శనివారం జీలుగుమిల్లిలో ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులనుండి మనుషులకు మనుషుల నుండి పశు వులకు సోకే వ్యాధులు ఉన్నాయని అన్నారు .ఈ సంక్రమిత వ్యాధుల పట్ల సాంఘిక ఆర్థికంగా పరిస్థితులు దెబ్బతింటాయని అన్నారు. కనుక టీకాలు తప్పనిసరిగా వేయాలని అన్నారు. జీలుగుమిల్లిలో నూతన పశు వైద్యశాల నిర్మాణానికి ఉన్నత అధికారులతో మాట్లాడతానని అన్నారు. జీలుగుమిల్లి మండలంలో ని సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు .పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ సాయిబుచ్చారావు మాట్లాడుతూ జీలుగుమిల్లి, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో మొత్తం 4 75 డోసులు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు .అనంతరం ఎమ్మెల్యే సిరి బాలరాజుని వైద్య సిబ్బంది ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి సర్పంచ్ సిరి జగదాంబ, ఉభయగోదావరి జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ ,జీలుగుమిల్లి మండల టిడిపి అధ్యక్షులు సుంకవల్లి సాయి ,జీలుగుమిల్లి మండలం జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము ,వైద్య అధికారిని జే లక్ష్మీ ప్రసన్న, సిబ్బంది ఏ సత్యనారాయణ, భవాని ,రైతులు పాల్గొన్నారు.

# బాలింతలకు పండ్లు పంపిణీ చేసిన మానవతా సేవ సంస్థ



**పెనుమంట్ర, పెన్ పవర్,జూలై- 06:**ఆచంట మానవతా సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలకు బేబీ కిట్స్, పండ్లు, మందులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మానవతా ఆచంట మండల శాఖ అధ్యక్షులు కుక్కల లీలా ప్రసాదు మాట్లాడుతూ బాలింతలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవతా ఆడిట్ కమిటీ మెంబర్ నెక్కంటి శివన్నారాయణ, ఛైర్మన్ నంబూరి అంజిబాబు, కో-చైర్మన్ వేంద్ర శ్రీనివాస్, ఆత్మీయ సహకార కమిటీ మెంబర్ మయూరి శర్మ, ఉపాధ్యక్షులు బొక్కా రామకృష్ణ, కోశాధికారి తమ్మినీడి సత్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శి మానేపల్లి వెంకటేశ్వర రావు, ఫిజియోథెరపిస్ట్ కె. యశ్వంత్ కుమార్ పాల్గొన్నారు.

# బిళ్లగుంటలో జగజ్జీవన్ రామ్ వర్ధంతి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై :**దళితులకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కళింగ లక్ష్మణరావు అన్నారు. పెంటపాడు మండలం బిళ్లగుంట గ్రామంలో జగజ్జీవన్ రామ్ వర్ధంతి శనివారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి కళింగ లక్ష్మణరావు, ఉండ్రాజ వరపు రాజు పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడని,గొప్ప సంఘసంస్కర్త, రాజకీయవేత్త, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కొరకు పోరాడిన పోరాట యోధుడు అని కొనియాడారు. 50 సంవత్సరాల పాటు రాజకీయంలో కొనసాగారని, అతి చిన్న వయసులోనే న్యాయశాఖ, కార్మిక శాఖ, రక్షణ శాఖ, వ్యవసాయం, ఎన్నో పదవులు చేపట్టి వాటికి వన్నెతెచ్చారన్నారు. ఇండో, పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన నిర్ణయాలు ఫలించాయని తెలిపారు . ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమం అయిందని అన్నారు. భారతదేశంలో కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించడానికి హరిత విప్లవం తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో యజ్జల రామారావు, కిల్లాడి రామయ్య, మోర్ల రాజేష్, యందం శ్రీనివాస్, పండు, కిషోర్, చిన్న బాబు, వెంకన్న, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.